# సూర్యుడిని నెత్తి కెత్తుకొని...



డా. రావి రంగారావు

# సూర్యుడిని నెత్తి కెత్తుకుని...

డా. రావి రంగారావు

**రావి రంగారావు సాహిత్య పీఠం**

**101, SANKHA CHAKRA NIVAS,
ANNAPURNA NAGAR, 5TH LINE EAST,
GORANTLA, GUNTUR-522032
Cell : 9247581825**

# SURYUDINI NETTI KETTUKUNI…

(FREE VERSE POEMS)

Dr. RAVI RANGARAO
M.A.,M.Ed.,M.Phil.,Ph.D.,PGDDE.,SLET.,
Retd. PRINCIPAL,
ANDHRA JAATEEYA COLLEGE OF EDUCATION,
MACHILIPATNAM-521002 &
Retd.Chairman, Board of Studies in Education, ANU.

Email raavirangarao@gmail.com
Blog ravirangarao.blogspot.in
Facebook : raavi rangarao, ravi rangarao, ravi ranga rao…
Cell : 9247581825

Copyrights reserved with the poet

**RAAVI RANGARAO SAAHITYA PEETHAM,**
**GUNTUR.**

**PUBLICATION No. 2**

**FIRST PRINT : April 2016**

**PRICE : Rs. 100**

For Copies
**Dr. RAVI RANGARAO**
**101, SANKHA CHAKRA NIVAS,**
**ANNAPURNA NAGAR, 5TH LINE EAST,**
**GORANTLA, GUNTUR-522034**

Cell 9247581825

# కవితా సూచిక


హృదయ యాత్ర 5

మనిషి సౌందర్యం 6

కవిత్వం కావాలి 7

ఉగాది మామిడి పండు 8

ఏ.టి.ఎం. కార్డు 10

ఎర్రచందనం దొరల్ని ఎదిరించిన...12

సంతృప్తి 15

నిత్యం ప్రణమిల్లుతూనే...16

చిన్ననాటి స్నేహం 17

మనిషి పని అయిపోయింది 18

దొంగల్ని గుర్తించటానికి సభలు 20

అమ్మను ప్రేమిద్దాం రండి 22

అద్దంలాంటి మిత్రుడు 23

స్త్రీ పురుషులు 24

నేత్ర రుచులు 25

డాక్టరు 26

హృదయం ఉంటేనే కదా 27

మురుగు దాడి 28

ఓటు హోమియో మందు 30

నేలను పలకరిస్తూ బంతి 32

మహా విశ్వాసం 34

నిద్రను తాగిన రాత్రి 35

ఆవులు కనిపించే దేవతలు 36

శబ్దాన్ని ప్రేమించండి 38

చీకటి ఓటరు 40

శాంతి ఉంటేనే విజ్ఞానం 41

మనిషికి పత్రాలు కావాలి 43

దాంపత్యం 45

అమృతంతో పోల్చలేను 46

పాడు పడిన కారు 48

చీకటి గంగాజలం 49

సహజ పరిణామం కాదు 51

అనుదిన వ్యాయామం 53

ఓటు 55

పని మనిషి 56

అమెరికాలో నా ఉదయపు నడక 57

ఈ గాజుపాత్రను కదపకు 59

ప్రపంచ బంధుత్వం నిలుపుకుంటూనే 60

పెట్టు మచ్చలతో బతుకుతున్నా 61

తెల్లని కోకిల పాట 62

ఆకాశం పార్కులో 64

నేను తాజా పాలమ్ముతాను 65

సరళ రేఖ లన్నిటినీ నమ్మలేం 67

ఆత్మ విశ్వాసం 69

నీవు కామదేనువ్వి 70

ముందు తాళం తీయటం... 71

మన మంచితనం 73

ఎండుటాకులకు కృతజ్ఞత 74

అమెరికా పాఠం 75
పువ్వుల్ని క్షిపణులుగా మారుద్దాం 78
షష్టి పూర్తి 80
కవితలు ఉగాదికి ప్రాణాలు 82
నాయకుడి విశ్వాసం 84
గాజు బొమ్మలు 85
మీ ప్రాణాల్ని మా దగ్గర... 87
ఈ వ్యాపార వాక్యం ఆపివేయాలి 89
కొత్త మన్మథుడు 91
ఆ అందమైన అమ్మాయి 93
కెమెరా మ్యాన్ 95
అత్తలారా ఆలోచించండి 96
నువ్వెప్పుడురా మారేది 98
దీపాన్నివ్వాలంటే ఎంత భయమో 100
దేశ శుద్ధి చేసే చీపురు 102
ఏం సెట్టులో ఏమో 104
నీవు పులివి కాదుకదా 105
విచ్ఛిన్నత ఆధునికత కాదు 107
దిగులు గడ్డపలుగు 109
హృదయాల్ని మళ్ళీ జాతీయం 112
స్వతంత్రం వచ్చింది 115
పుష్కర స్నానాలు 117
ఎండల ప్రవాహం 120
ప్రాణం లేని రైతు 121
జీవన క్రమం 124
రియల్ మోసాల పేరయ్య 125
వీరు వ్యభిచార నిరోధక ఉద్యమకారులు127
నీ  కానుకలమీద ఊరు పేరు 129
దేవుణ్ణి అడుక్కుంటున్నా రెందుకు 131
వర్షం 132
రాళ్ళు రాళ్లు రాళ్ళు 133
నల్ల పిల్ల స్నానం 136
డాక్టర్ రిపోర్ట్ 137
శిలా శాసనాలు 138
మాయదారి యంత్రం 140
మా వాడికి వజ్రాయుధం దొరికింది 142
రంకు రాజకీయం ఒకటి కాదు 143
ఉగాది 144
దుర్యోధన ముద్రకు తిరుగు లేదు 146
పూల నిప్పుల స్నానం 147
జీవన సమత 149
భార్య 150
అన్నమే మాకు ప్రధానం 151
దర్జా తెచ్చే దర్జీ 153
రేపటి ఎన్నికల్లో చంపే తీరుతుంది 155
సూర్యుడిని నెత్తికెత్తుకొని...  156

# చెట్లది హృదయయాత్ర

మనుషులకే కాదు,

చెట్లకూ ఉంటాయి భావాలు,

అవే పక్షులు...

లోక మంతా తిరిగి

రాత్రికి విశ్రాంతి తీసుకుంటాయి.

మనుషులకే కాదు-

చెట్లకూ ఉంటాయి చేతులు,

అవే పచ్చని ఆకులు...

ఎర్రటి ఎండల గనుల్లో పని చేసి

సంపద బంగారం సృష్టిస్తాయి.

మనుషులకే కాదు-

చెట్లకూ ఉంటాయి ల్లక్ష్యాలు,

అవే పూలు, పండ్లు, కాయలూ...

ప్రపంచ మంతా చేరి

ప్రాణ శక్తులుగా మారుతాయి...

చెట్లతో మనుషులు పోటీ పడలేరు-

జీవ దేశాన్ని  కాపాడే సైనికులు చెట్లు,

జగతి ప్రాణాల్ని పోషించే సైరికులు చెట్లు...

చెట్లది హృదయయాత్ర,

మనుషులది దేహయాత్ర.

# మనిషి సౌందర్యం

ఆకాశం అందంగా ఉంది
మేకప్ వేసుకోదు కాబట్టి,

మబ్బు లందంగా ఉన్నాయి
ఫేస్ పౌడరు రాసుకోవు కాబట్టి,

అరణ్యా లందంగా ఉన్నాయి
బ్యూటీ క్రీములు పూసుకోవు కాబట్టి,

కొండ లందంగా ఉన్నాయి
నెత్తికి నలుపు రంగు పులుముకోవు కాబట్టి...

ప్రతి మనిషి అందంగా ఉంటాడు
ప్రకృతిలో భాగంగా బతికేటప్పుడు.

# కవిత్వం కావాలి

కవిత్వం రాయాలి,
మురికి గుండెల్లో దించే రోహిణి కార్తె ఎండమంట లాంటి కవిత్వం రాయాలి...
కవిత్వం రాయాలి...
తోటమాలిని సేద దీర్చే మల్లెపూల పంట లాంటి కవిత్వం రాయాలి...
కవిత్వం రాయాలి,
ఒక్క కవితలోనే మంటలు, పంటలు ఉండి తీరాలి,

కొందరికి మంట లాంటి కవిత్వం కావాలి,
కొందరికి పంట లాంటి కవిత్వం కావాలి...

నాకు మాత్రం
పచ్చని పంటలు, వెచ్చని మంటలు...
రెండూ ఉండే కవిత్వం కావాలి,
మంచు పర్వతాల సొగసులు, అగ్ని పర్వతాల జ్వాలలు...
రెండూ ఉండే కవిత్వం కావాలి,
కవిత్వం కావాలి, కవిత్వం కావాలి
అలా ఉండే కవిత్వం కావాలి...

ఒక్క కవితతోనే ఒక్కసారే
వాడికి సమాధి కావాలి,
వీడికి పునాది కావాలి.

## ఉగాది మామిడి పండు

కాలాని కెంత ప్రేమో-
ఉగాదికి తెస్తూ ఉంటుంది
మధుర మైన మామిడి పండు....

అది పేదవాడి కందే లోగానే
జెండా లొచ్చి కొరికేస్తున్నాయి,
వర్ణా లొచ్చి జుర్రేస్తున్నాయి,
ఆయుధా లొచ్చి నాకేస్తున్నాయి...

అమ్మ చూసుకునే అపుడే పుట్టిన బిడ్డలా
మామిడి టెంకను వదిలిపెట్టదు కాలం...

"మనసులో నాటుకో,
పచ్చని చెట్టుగా బతుకుతావు,
కమ్మని భవిష్యతు పొందుతా"వంటూ
కాలం ఇస్తున్న టెంక నచ్చక
గాల్లోకి విసిరి పారేస్తున్నాడు మనిషి...

వాడెవడో వచ్చి
బాంబుకు రూపాయల నోట్లు చుట్టగానే
తన మనసులో గొయ్యి తనే తవ్వుకుని
ఎంత బలంగా నాటుకుంటున్నాడో మనిషి...

హత్య చేస్తున్న వాణ్ణి ఆపగలం కాని
ఆత్మహత్య చేసుకునే మనిషిని ఎవ డాపగలుగుతాడు!

అయినా నాకో నమ్మకం-
టెంకను గుండెలోకి తీసుకున్న గాలి
ఎక్కడో ఒక చోట మంచి మనసులో నాటక మానదు,
అక్కడ మామిడి తోటలు వెలసి
వెలుతురు పండ్లు పంచే ఉదయం ఆగదు.

( మచిలీపట్నం, టౌన్ హాలులో కృష్ణా జిల్లా సాంస్కృతిక మండలి ఉగాది కవి సమ్మేళనంలో కవిత )

# ఎ.టి.ఎం.కార్డ్

ఒసే ఏటీయమ్ కార్డా...

ఎంత పని చేసావే...

నా పవిత్ర పరిశ్రమ స్వేదానికి

నన్ను అంటరానిదానివిగా మార్చావు,

ఆత్మాభిమానంతో బతుకుదాం అనుకున్న నన్ను

నా భర్తముందు నన్నో బిచ్చగత్తెగా చేసావు...

దమ్మిడీ సంపాదన లేకుండా

విలాసాలకు మరిగిన నా భర్తకు

నాన్ వెజిటేరియనుగానో, డీలక్స్ సినిమా టికెటుగానో

నాన్ స్టాపు మందు బాటిలుగానో మారి

కోర చూపుతో నా తాళిని, నన్ను... ఎగతాళి చేస్తున్నావు,

పండక్కి ఓ కొత్త చీర కొనిపెట్ట మంటే

ఎవడికి బీటేయ్యటాని కంటాడు,

ఆ రోజు నాకు బీటేసి నన్ను ముంచేసిన వీడు...

ఓ చిన్న గొలుసు చేయించమంటే

దొంగలు లాక్కుపోతా రంటాడు...

నా జీవితాన్నే నిలువునా దోచేసిన దొంగ వీడు...

నా కన్నా పెట్టి చాకిరి చేసే

బాల కార్మికులు నయం,

వాళ్ళు సంపాదించుకున్నది

వాళ్ళ అవసరానికి వాడుకుంటారు,

నా కన్నా రోడ్డుమీద
అడుక్కొనే బిచ్చగాళ్ళు నయం,
వాళ్ళు సంపాదించుకున్నది
సమయోచితంగా ఉపయోగించుకుంటారు,
నా కన్నా నా కొడుకే నయం,
అదరగొట్టో బెదరగొట్టో కావాలనుకొన్న
ఐస్ క్రీముకు డబ్బులు కొట్టేయగలడు,
నా కన్నా మా ఇంటి పనిమనిషి నయం
అడ్వాన్సుగా యాభయ్యో వందో పట్టేయగలదు,

ఈ దేశంలో ఆడది
డబ్బు సంపాదించే యంత్రం కావాలి కాని
డబ్బు ఖర్చు పెట్టే మనిషి కాకూడదు,
డబ్బు కోసం ఆడదాన్ని అమ్ముకొనే దేశంలో
డబ్బు కోసం పెళ్లి చేసుకుంటున్న మగవాళ్ళున్న దేశంలో
ఆడవాళ్ళు అంగడి సరుకు,
కట్టుకున్న ఆడది ఇంటి సరుకు,

ఇల్లంటే ఒకప్పుడు ఇల్లాలు,
ఇల్లంటే ఇప్పుడు ఒక ఆడదాని
ఎటియం కార్డు వాడుకునే మగాడు.

# ఎర్ర చందనం దొరల్ని ఎదిరించిన వీరులు

డియర్ డేవిడ్, ప్రియమైన శ్రీధర్...

మీరెంత అమాయకులురా బాబూ...

గుండెల్లో రకరకాల

రాజకీయ జెండాలు పెట్టుకున్నవాళ్ళు

తుపాకులు గొడ్డళ్ళు కత్తులు కర్రలు

చేతుల్లో పెట్టుకుంటారని తెలియదా...

తిరుమల కొండల్లో వెంకన్న

అడుగడుగునా తిరుగుతుంటా డంటారు,

స్మగ్లర్లు మిమ్మల్ని నరుకుతుంటే

భక్తుల దర్శనాలతో ఆయన “బిజీ”గా ఉంటాడని తెలియదా...

అరణ్య సంపద అమ్ముకుంటూ

ఏనుగుల్ని పులుల్ని సింహాల్ని చంపుతూ

తోలుతో ఎముకలతో వ్యాపారం నిచ్చెన వేసుకొని

సింహాసనా లెక్కుతున్న దృశ్యాలు మీకు తెలియదా...

తిరుమల కొండల్లో నక్సలైట్లుంటే

మీ కెప్పుడో తుపాకు లిచ్చుండేవాళ్ళు,

అయినా ఆయుధాలు లేకుండా

అడవుల లోతుల్లోకి ఎందుకెళ్ళారు!

ఇపుడు రాజ్యం ఏ భోజ్యంతో బతుకుతున్నదో తెలియదా...

చూసారా ఇపుడు...

రాజకీయ పక్షా లెంత "బిజీ"గా ఉన్నాయో...

వాళ్లకు తెలంగాణా కావాలట...

వీళ్ళకు సమైక్యాంధ్ర కావాలట...

కమ్యూనిస్టులు కూడా కనీసం

మీ హత్యలు ఖండించటం లేదు...

మీ నిజాయితీ మెచ్చుకొనే దెవరు?

ఆకాశంలో ఒక సూర్యుడు,

నేల మీద మీ భార్యా పిల్లలు తప్ప!

దేశం అంతా గుడ్డిదైపోయిందని మీకు తెలియదా...

కళ్ళున్న కలాలు కూడా అందమైన అమ్మాయిల కళ్ళమీద

ప్రేమకవిత్వం కురిపిస్తున్నాయి కాని

మిమ్మల్ని మింగుతున్న కబంధుల్ని ఖండించే

"రామ"కవిత్వం రాయటం లేదు...

స్మగ్లరు అడవిలో ఉంటే

ఓ ఫోన్ కొట్టి వెళ్తే ఎంత బాగుండేది,

వాళ్ళు సరదాగా మరోసారి పారిపోయేవాళ్ళు...

మీరు చాలా "సీరియస్" గా "స్మగ్లర్ల పని పడతాం" అని

పత్రికలకు ప్రకటిస్తే నిప్పులాంటి అధికారులని మీకు పేరొచ్చేది,

పుత్రికలకు కావలసిన కట్నం స్మగ్లర్లే ఇంటికి తెచ్చిచ్చేవాళ్ళు...

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Suryudini+Netti+Kettukoni**

* * *